


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 34, పేజీలు - 08

మంగళవారం, జులై 8, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




మరో బాంబ్ 2లో..

## పేల్చిన ట్రంప్



ఆపరేషన్ 2లో..

## సిందూర్ ఎఫెక్ట్



పెరూలో బయటపడిన

## ప్రాచీన నగరం


2లో..



## టెక్సాస్‌లో భారీ వరదలు

2లో..

# ఉపఎన్నిక పరీక్ష



**-నాలుగు పార్టీలు పోటీ చేస్తే ఎలా.?**

**- గెలుపు అవకాశాలు ఎవరికి.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు.

**అన్ని పార్టీలూ..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.

2లో..

# బ్రిక్స్ కూటమిలో కొత్త సభ్యదేశం

**- ఇండోనేషియాకు స్వాగతం పలికిన ప్రధాని మోదీ**



**రియో డి జనీరో (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయంగా వేగంగా ప్రాధాన్యం సంతరించుకుంటున్న బ్రిక్స్ కూటమి మరింత విస్తరించింది. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న 17వ బ్రిక్స్ సదస్సులో ఇండోనేషియా పూర్తిస్థాయి సభ్యదేశంగా చేరింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ పరిణామం బహుళపక్ష వేదికలపై భారత్ కు పెరుగుతున్న దౌత్యపరమైన పలుకుబడికి నిదర్శనమని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సదస్సు వివరాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి

2లో..

# ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

**- కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య**

**- గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి**

**- ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు.

2లో..

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

**- రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**

**- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

**- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల పుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు

2లో..

# మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుంది

**- రుద్రాక్ష మొక్క నాటి ప్రతిజ్ఞ చేసిన రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ వర్సిటీలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడి బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్క నాటిన ఆయన ప్రతి మహిళ కూడా ఇంట్లో పెరడులో రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మీ రాజకీయ జీవితాన్ని మొక్కలు నాటడంతో ప్రారంభించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయని మహిళలకు 50కు పైగా సీట్లు వస్తాయని తెలిపారు. తాను మాత్రం ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు మహిళలకు ఇప్పించి గెలిపిస్తానని చెప్పుకొచ్చారు. మొక్కలు నాటి వనాలు ఏర్పాటు చేసినప్పుడే అభివృద్ధికి విలువ ఉంటుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

2లో..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికను సవాలుగా స్వీకరిస్తున్నాం

**- 25 రోజుల్లో బీజేపీ రాష్ట్ర నూతన కమిటీ ప్రకటన**

**- కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం**

**- ఇకపై స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూర్తిస్థాయిలో దృష్టి**

**- పార్టీలో ఎలాంటి వర్గాలు లేవని స్పష్టం చేసిన చీఫ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికను తమ పార్టీ ఒక సవాలుగా తీసుకుంటోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. బలమైన ప్రతిపక్షం బరిలో ఉంటే ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న 25 రోజుల్లోనే బీజేపీ పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని రామచందర్‌రావు వెల్లడించారు. పార్టీలోని ముఖ్య నేతలతో చర్చించి,

2లో..

# కరేడు రైతులకు మద్దతు ప్రకటించని వైసీపీ

**- ఇండోసోల్ కంపెనీ జగన్‌కు దగ్గరవాళ్లది అయినందునేనా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** నెల్లూరు జిల్లా కరేడు గ్రామ ప్రజలు ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తున్నారు. తాము భూములు ఇచ్చేది లేదంటున్నారు. సాధారణంగా ఏదైనా రాజకీయ పార్టీకి ఇలాంటి ప్రజల స్వచ్ఛంద ఉద్యమం లభిస్తే

2లో..

# ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతాం

**- సవాళ్లంటే ఇష్టం.. అందుకే విద్యాశాఖ తీసుకున్ననన్న లోకేష్**

**- నెల్లూరులో చారిత్రక వీఆర్ మోడల్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్**

**- 2019 మంగళగిరి ఓటమి తనలో పట్టుదల పెంచిందని భావోద్వేగ ప్రసంగం**

**- సీఎం సూచనతోనే మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం ప్రవేశపెట్టామని వెల్లడి**




**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** 2019 ఎన్నికల్లో మంగళగిరిలో ఎదురైన ఓటమి తనలో తీవ్రమైన కసిని, పట్టుదలను పెంచిందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ ఓటమి నుంచే పాఠాలు నేర్చుకుని ఐదేళ్ల పాటు కష్టపడినందుకే, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని మెజారిటీతో ప్రజలు తనను గెలిపించారని ఆయన భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. నెల్లూరులో చారిత్రక వీఆర్ మోడల్ పాఠశాలను సోమవారం ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లోకేశ్ మాట్లాడుతూ, సవాళ్లను స్వీకరించడం తనకు ఇష్టమని, అందుకే ఎంతో కష్టమైన శాఖ అని తెలిసినా విద్యాశాఖ బాధ్యతలను కోరి మరీ తీసుకున్నానని తెలిపారు. "చాలా మంది సీనియర్లు, జూనియర్లు ఇది కఠినమైన శాఖ, నీకెందుకు అని అడిగారు. కానీ విద్యావ్యవస్థను మార్చగలిగితే ఏ శాఖనైనా మార్చవచ్చనే నమ్మకంతోనే ఈ బాధ్యత చేపట్టా. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నా," అని ఆయన స్పష్టం చేశారు.

2లో..

# ఒలింపిక్స్‌లో 2 గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

**- కేంద్రాన్ని కోరిన రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఖేలో ఇండియా గేమ్స్‌ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక

2లో..

# పాక్ సైన్యం నమ్మిన బంటును నేను

**- ఎన్ఐఏ విచారణలో తహవూర్ రాణా సంచలన కామెంట్లు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2008లో ముంబైలో జరిగిన భయంకరమైన 26/11 ఉగ్రదాడుల కుట్రలో కీలక సూత్రధారి అయిన తాహవూర్ రాణా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కస్టడీలో సంచలన విషయాలను వెల్లడించినట్లు సమాచారం. పాకిస్థాన్ సైన్యానికి తాను విశ్వసనీయ ఏజెంట్‌గా పని చేశానని, 26/11 దాడులు జరిగిన సమయంలో తాను ముంబైలోనే ఉన్నట్లు రాణా అంగీకరించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ పరిణామం 26/11 దాడుల పాకిస్థాన్ సంబంధాలపై మరింత లోతైన దర్యాప్తునకు మార్గం సుగమం చేసింది. తహవూర్ రాణా పాకిస్థాన్ సైన్యంలో వైద్య విభాగానికి చెందిన మాజీ అధికారి. 2008 ముంబై దాడుల కుట్రలో డేవిడ్ హెడ్లీతో కలిసి కీలక పాత్ర పోషించినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. దాడులకు ముందు హెడ్లీ భారత దేశంలో రెక్కీ నిర్వహించడానికి, లష్కరే తొయిబాకు సంబంధించిన కార్యకలాపాలను సులభతరం చేయడానికి రాణా సహాయం చేసినట్లు భారత దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. సంవత్సరాల తరబడి కొనసాగిన న్యాయ పోరాటం తర్వాత అమెరికా నుంచి రాణాను భారత్‌కు రప్పించడంలో ఎన్ఐఏ ఇటీవలే విజయం సాధించింది.ఎన్ఐఏ కస్టడీలో ఉన్న రాణా రోజుకు సుమారు 10 గంటల పాటు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విచారణలో అతను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో తనకున్న సంబంధాలపై కీలకమైన వివరాలను వెల్లడించాడని వర్గాలు వెల్లడించాయి. అబు ఖహఫా, అబు అల్కమా, సాజిద్ మజీద్ వంటి సహ-కుట్రదారులకు సంబంధించిన స్కెచ్‌లు, ముఖ్యమైన నిఘా సమాచారాన్ని కూడా ఎన్ఐఏ సేకరించినట్లు సమాచారం. ముంబై దాడులకు కుట్ర పన్నిన ప్రధాన వ్యక్తులలో రాణా ఒకరని, ఆ దాడుల్లో 166 మంది మరణించారని, 238 మందికి

2లో..

# మరో బాంబ్ పేల్చిన ట్రంప్

**- బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు**

న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికా, బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చింది. బ్రిక్స్ కూటమి అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశంపైన అయినా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. "బ్రిక్స్ కూటమి అవలంబిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలతో ఏ దేశం ఏకీభవించినా, ఆ దేశంపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తాం. ఈ విషయంలో మీరంతా దృష్టి సారించినందుకు ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త సుంకాల విధానానికి సంబంధించిన అధికారిక లేఖలను సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వివిధ దేశాలకు పంపనున్నట్లు మరో సందేశంలో తెలిపారు. ప్రస్తుతం బ్రెజిల్‌లోని రియో డి జెనీరోలో బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో అమెరికా ఏకపక్షంగా సుంకాలను పెంచడంపై బ్రిక్స్ దేశాల నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఏకపక్షంగా, విచక్షణారహితంగా సుంకాలను పెంచడం, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం" అని బ్రిక్స్ దేశాలు ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి. పర్యావరణ పరిరక్షణ పేరుతో అభివృద్ధి చెందుతున్న దేశాలపై కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు వాణిజ్య ఆంక్షలు విధించడాన్ని కూడా వారు తప్పుబట్టారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో పాటు సౌదీ అరేబియా, ఈజిప్ట్, యూఏఈ, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. బ్రిక్స్ దేశాల ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.?

# ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్

**- టర్కీ సంస్థకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలోని విమానాశ్రయాల్లో సేవలు అందిస్తున్న టర్కీ సంస్థ 'సెలెబి'కి ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమ సంస్థకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) రద్దు చేసిన సెక్యూరిటీ క్లియరెన్స్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సెలెబి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. జాతీయ భద్రతకు సంబంధించిన విషయంలో ప్రభుత్వ నిర్ణయమే సరైనదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. కేవలం దేశ భద్రతను దృష్టిలో ఉంచుకొనే సెలెబి సంస్థ క్లియరెన్స్‌ను రద్దు చేసినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అంతకుముందు, తమకు ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా బీసీఏఎస్ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకుందని సెలెబి తరఫు న్యాయవాది వాదించారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 3,800 మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, భారత విమానయాన రంగంలో పెట్టుబడులపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ డ్రోన్లు, క్షిపణులను అందించి మద్దతుగా నిలిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌లో 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం జోరందుకున్న క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం భద్రతాపరమైన చర్యలు తీసుకుంది. దేశంలోని పలు ట్రావెల్ ఏజెన్సీలు, పలు యూనివర్సిటీలు కూడా టర్కీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి.

# పెరూలో బయటపడిన ప్రాచీన నగరం

**- 'పెనికో' అనే ప్రాచీన నగరాన్ని గుర్తించిన పరిశోధకులు**

పెరూ (ప్రశ్న న్యూస్) అమెరికా ఖండంలోనే అత్యంత ప్రాచీన నాగరికతగా భావించే 'కారల్'కు సంబంధించిన కీలక రహస్యాలను ఛేదించే దిశగా పురావస్తు శాస్త్రవేత్తలు భారీ ముందడుగు వేశారు. పెరూలో 'పెనికో' అనే ఓ పురాతన నగరాన్ని తాజాగా గుర్తించారు. ఆసియా, మధ్యప్రాచ్యంలో తొలి నాగరికతలు విలసిల్లిన కాలంలోనే ఈ నగరం కూడా ఉనికిలో ఉండి ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ ఆవిష్కరణ అమెరికా చరిత్రపై కొత్త వెలుగును ప్రసరింపజేస్తోంది. ఎనిమిదేళ్లుగా సాగిస్తున్న సుదీర్ఘ పరిశోధనల ఫలితంగా ఈ నగరం వెలుగు చూసింది. డ్రోన్ ఫుటేజ్ ఆధారంగా పరిశోధనలు చేయగా, నగరం మధ్యలో కొండపై ఒక వృత్తాకార నిర్మాణం, దాని చుట్టూ మట్టి, రాళ్లతో నిర్మించిన భవనాల అవశేషాలు కనిపించాయి. ఇప్పటివరకు మొత్తం 18 నిర్మాణాలు బయటపడ్డాయని, వీటిలో ప్రార్థనా మందిరాలు, నివాస గృహాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ నగరం ఒకప్పుడు పసిఫిక్ తీరం, అండీస్ పర్వతాలు, అమెజాన్ నదీ ప్రాంతాల మధ్య కీలక వాణిజ్య కేంద్రంగా పనిచేసి ఉంటుందని వారు అంచనా వేస్తున్నారు. పరిశోధనల్లో భాగంగా ఇక్కడి కట్టడాల నుంచి ఉత్సవాలకు వాడిన వస్తువులు, మట్టితో చేసిన మనుషులు, జంతువుల బొమ్మలు, పూసలు, సముద్రపు గవ్వలతో రూపొందించిన ఆభరణాలను సేకరించారు. క్రీస్తు పూర్వం 3000 నాటి అత్యంత ప్రాచీన నగరమైన కారల్‌కు సమీపంలోనే పెనికో ఉండటం గమనార్హం. పిరమిడ్లు, అత్యాధునిక నీటిపారుదల వ్యవస్థలతో విలసిల్లిన కారల్ నాగరికత గురించి మరిన్ని వివరాలను పెనికో నగరం అందిస్తుందని పరిశోధకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# టెక్సాస్‌లో భారీ వరదలు

**- నిమిషాల్లో రోడ్డు మాయం**

టెక్సాస్ (ప్రశ్న న్యూస్) చూస్తుండగానే కళ్ల ముందే ఓ రోడ్డు అదృశ్యమైంది. ఐదు నిమిషాల వ్యవధిలో ప్రశాంతంగా ఉన్న ప్రాంతం ఉగ్రరూపం దాల్చిన నదిలా మారిపోయింది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో లానో నది సృష్టించిన ఈ బీభత్సానికి సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు పోటెత్తడంతో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గ్వాడల్పే నది సమీపంలోని క్యాంప్ మిస్టిక్‌లో ఉంటున్న 10 మంది బాలికలు, ఒక కౌన్సలర్‌తో సహా 11 మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఈ క్యాంపు ఏకంగా 20 అడుగుల నీటిలో మునిగిపోయిందంటే వరదల తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.ఈ వరద విలయం కారణంగా టెక్సాస్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఇప్పటివరకు అధికారిక లెక్కల ప్రకారం 82 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 41 మంది ఆచూకీ తెలియరాలేదు.

మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం ఆవేదన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికను సవాలుగా స్వీకరిస్తున్నాం

అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీలో ఎటువంటి వర్గాలు లేవని, అందరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐక్యంగా పనిచేస్తారని ఆయన వివరించారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ పెద్దగా దృష్టి సారించలేదని, అయితే ఈసారి వాటిపైనా ప్రత్యేకంగా దృష్టి పెడతామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పభుత్వ పాఠశాలలను ప్రైవేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతాం

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగులతో పాటు ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం ప్రవేశపెట్టడం వెనుక ఉన్న ఆసక్తికర విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. "గతంలో ఒక పాఠశాల సందర్శనలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు విద్యార్థులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఆ అన్నం బాగాలేదని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఆయన వెంటనే ఆదేశించారు.

ఆయన సూచన మేరకే ఈ మార్పు తీసుకొచ్చాం," అని వివరించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఏటా జులై 10, డిసెంబర్ నెలల్లో మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌లు నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి ముందు లోకేశ్ పాఠశాలలోని తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని పరిశీలించి, విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. వారితో కలిసి క్రికెట్, వాలీబాల్ ఆడి ఉత్సాహపరిచారు. మూతబడిన ఈ పాఠశాలను పునఃప్రారంభించడానికి విశేష కృషి చేసిన మంత్రి నారాయణను ఆయన అభినందించారు. ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను సత్కరించారు.

# ఉపఎన్నిక పరీక్ష

**- మైనారిటీలూ ఎక్కువే..**

జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

**- పనితీరును బేరీజు వేసుకునేందుకు..**

బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

# బ్రిక్స్ కూటమిలో కొత్త సభ్యదేశం

(ఆర్థిక సంబంధాలు) దమ్ము రవి మీడియాకు వెల్లడించారు. "సదస్సులో తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ద సిల్వాకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే బ్రిక్స్ కూటమిలో పూర్తిస్థాయి సభ్యదేశంగా చేరిన ఇండోనేషియా అధ్యక్షుడికి స్వాగతం పలికారు" అని దమ్ము రవి వివరించారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడాన్ని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ఎంతో విలువైనదిగా భావించారని ఆయన తెలిపారు. ఈ చేరికపై ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో కూడా స్పందించారు. 'సమ్మిళిత, సుస్థిర పాలన కోసం గ్లోబల్ సౌత్ దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సులో ప్రపంచ సవాళ్లపై సభ్య దేశాల నేతలతో అభిప్రాయాలు పంచుకున్నట్లు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపారు. ఆర్థిక, సాంకేతిక, విద్యా రంగాల్లో జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూ, న్యాయమైన ప్రపంచ సహకారానికి ఇండోనేషియా కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ చేపట్టనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడిందని దమ్ము రవి పేర్కొన్నారు. వ్యవస్థాపక సభ్యదేశమైన భారత్ పాత్రను సదస్సులో ప్రత్యేకంగా గుర్తించారని తెలిపారు. ఈ సదస్సులో 11 శాశ్వత సభ్యదేశాలు, 9 భాగస్వామ్య దేశాలు, 8 ఆహ్వానిత దేశాలు, 7 అంతర్జాతీయ సంస్థల అధిపతులు పాల్గొనడం బ్రిక్స్ కు పెరుగుతున్న ప్రాముఖ్యతను సూచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

"కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ప్రజా భద్రత కోసం, నేరాల కట్టడి కోసం, దర్యాప్తు నిమిత్తం షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు.
రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

**- ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన**

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు.

పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం– మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఒలింపిక్స్‌లో 2 గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించి సహకరించాలని కోరారు. హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో తరహాలో రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరారు. ముఖ్యంగా ఖేలో ఇండియా గేమ్స్ తో పాటు భారత్ లో నిర్వహించే ఒలింపిక్స్ లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించాలని కోరిన రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలని అడిగారు.

## మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుంది

అందుకే తెలంగాణను పచ్చని వానాలకు కేరాఫ్ అడ్రెస్‌కుగా చేసేందుకు 18 కోట్ల మొక్కలు నాటే యజ్ఞం చేపట్టామన్నారు. "వనమహోత్సవం మంచి కార్యక్రమం, మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుంది. వనమే మనం మనమే వనం అన్నారు పెద్దలు. వనం పెంచినప్పుడే అభివృద్ధి పథం వైపు నడుస్తాం. అందుకే ఇవాళ అటవీ శాఖ ఆధ్వర్యంలో 18 కోట్ల మొక్కలు నాటాలని బృహత్తర కార్యక్రమం తీసుకున్నారు.

**- అమ్మ తలచుకుంటే తెలంగామ హరితవనం అవుతుంది**

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారని రేవంత్ గుర్తు చేశారు. అదే తల్లులు రెండేసి మొక్కలు నాటితే కచ్చితంగా తెలంగాణ హరితవనంగా మారుతుందని ఆకాంక్షించారు. "మహిళలు, విద్యార్థులు, అధికారులు, మంత్రులు అందరూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగమయ్యారు. అయితే నేను ప్రత్యేకంగా మా అక్కల్ని చెల్లెళ్లను విజ్ఞప్తి చేస్తున్నాను. పెరుడులో రెండు చెట్లు పెంచితే ఎంతో అద్భుతంగా ఉంటుంది. అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని ప్రధానమంత్రి అన్నారు. అదే తల్లి కూడా రెండు మొక్కలు నాటి పెంచితే తెలంగాణ మొత్తం హరితవనం అవుతుంది. ఆకుపచ్చ తెలంగాణగా మారుతుంది. అమ్మ పర్యవేక్షణలో ఏం చేసినా రక్షణ ఉంటుంది.

**- మహిళలకు కీలక బాధ్యతలు అప్పగింత**

మహిళలకు ఎలాంటి బాధ్యతలు అప్పగించా విజయం వరిస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి. అందుకే ప్రజాపాలనలో అన్నీ మహిళల కేంద్రంగానే చేపడుతున్నట్టు తెలిపారు. వ్యాపారాల్లో కూడా మహిళలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. " అమ్మ ఆదర్శ పాఠశాల పేరు మీద గ్రామాల్లో పాఠశాలల నిర్వహణ బాధ్యత ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల అటెండెన్స్ ఉపాధ్యాయులు తీసుకుంటే గురువుల వచ్చారో లేదో మహిళలు చూస్తున్నారు. ఒకప్పుడు సోలార్ వ్యాపారం పెట్టాలంటే అదానీల వైపు చూడాల్సి వచ్చేది. ఇప్పుడు వాటిని స్వయం సహాయక సంఘాలకు ఇచ్చం. ఇవాళ ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు. అమ్మవారి ఇంటికి వెళ్లాలన్నా అమ్మవారిని దర్శించుకోవాలన్నా కుమారుడికో భర్తకో డబ్బులు అడగాల్సి వచ్చేది. ఇప్పుడు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఇలా ప్రయాణం చేయడమే కాదు, ఆడబిడ్డలే ఆర్టీకి కిరాయి బస్‌లు ఇస్తున్నారు.

**- ఇందిరా మహిళా శక్తి కేంద్రం చూసి రండి**

హైటెక్ సిటీ అంటే విప్రో, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు గుర్తుకు వస్తాయన్నారు రేవంత్ రెడ్డి. కానీ హైటెక్ సిటీకి మించేలా మహిళలకు భారీ స్థలం కేటాయించి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. మదు ఎకరాల స్థలం ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులను అమ్మేందుకు అవకాశం కల్పించామన్నారు. " ఇవాళ హైటెక్ సిటీ అంటే విప్రో, మైక్రోసాఫ్ గుర్తుకు వస్తాయి. కానీ అక్కలకు మూడున్నర ఎకరాలలో స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి పేరుతో అప్పగించాం. అక్కడ వారి తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవచ్చు. ఎందుకో మీడియా దీనిపై దృష్టి పెట్టడం లేదు. మొన్న నిర్వహించిన భారత్ సమ్మిట్‌కు వచ్చిన ప్రపంచ స్థాయి ప్రతినిధులు అక్కడకు వెళ్లారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారంతా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని అభినందించారు.

**- డ్వాక్రా సంఘాల్లో చేరండీ లక్షాధికారులు అవ్వండి**

రాష్ట్రంలో మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు రేవంత్ రెడ్డి. దీనికి మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 65 లక్షల మహిళా సంఘాలు ఉన్నాయని వీటిని కోటికి పెంచాలని సూచించారు. వారికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక రాయితీలు ఇచ్చి కోటీశ్వరులను చేస్తామన్నారు రేవంత్. స్వయం సహాయక సంఘాలు 65 లక్షళ మంది ఉన్నారు. దీన్ని కోటికి పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గతంలో 18 ఏళ్ల పైబడి 60 ఏళ్ల లోపు ఉన్న వాళ్లకే ఈ సంఘాల్లో చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ వయసును 17 ఏళ్లకు తగ్గించాం. 17ఏళ్లకుపైబడిన వాళ్లు ఎవరైనా మహిళలు ఈ సంఘాల్లో చేరొచ్చు. పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తక్కువగా ఉన్నాయి. తెలిసిన వారందర్నీ సంఘాల్లో చేర్చాలని రిక్వస్ట్ చేస్తున్నాను.

**- సీఎం తినే బియ్యం మహిళలకు ఇస్తున్నాం**

ఆత్మగౌరవంతో బతికేందుకు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు రేవంత్. గత పదేళ్లు మహిళల గురించి పట్టించుకున్న వారు లేరని వాపోయారు. ఆడబిడ్డలకు సన్నబియ్యం ఇస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ఏ బియ్యం తింటున్నారో అవే ఇస్తున్నాం. ఆడబిడ్డలను మేలు జరగాలని ఆత్మగౌరవంతో బతకాలని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. పదేళ్లు ఏనాడు ఆడబిడ్డలను పట్టించుకోలేదు. ఐదేళ్లు మంత్రివర్గంలో వారికి స్థానమే లేదు. ఈ మీటింగ్‌లో ఆడబిడ్డలు కూర్చొని ఉంటే మగవారు నిలబడే ఉన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇలానే ఉంటుంది.

**- రిజర్వేషన్లు వస్తున్నాయి రెడీగా ఉండండి**

వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా 60మంది మహిళలు అసెంబ్లీలో కూర్చుంటారని రేవంత్ తెలిపారు. అందుకు తగ్గట్టుగా మహిళలు నాయకులుగా ఎదగాలని అన్నారు. ఇంట్లో రెండు మొక్కలు నాటి రాజకీయ నాయకులుగా ఎదిగే కార్యచరణకు శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇచ్చిన రిజర్వేషన్లు ఫలితంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు చోటు లభించింది. చాలా మంది నాయకులుగా ఎదిగేందుకు దారి దొరికింది. ఇప్పుడు తొందరలో ఎమ్మెల్యేలకు రిజర్వేషన్లు రాబోతున్నాయి. 153 సీట్లలో చట్టప్రకారం 50కిపైగా సీట్లు మహిళలకు వస్తాయి. నేను ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు ఆడబిడ్డలకు ఇప్పిస్తాను. మంచి పేరు తెచ్చుకోండి. ఎమ్మెల్యే సీటు ఇచ్చి గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా. ఇల్లు నడిపిన వాళ్లు ప్రభుత్వాలు బాగా నడుపుతారు. చెట్లు నాటడంతోనే ఈ ప్రక్రియను మొదలు పెట్టండి. రెండు చెట్లైనా నాటండి. అని పిలుపునిచ్చారు.

# కరేడు రైతులకు మద్దతు ప్రకటించని వైసీపీ

వెంటనే మద్దతు పలికేస్తారు. ముఖ్యంగా విపక్ష పార్టీలు ఇలాంటి అవకాశాల్ని వదులుకోవు. కానీ ఏపీలోని ప్రతిపక్షం మాత్రం ఈ కరేడ్ రైతులకు మద్దతు పలికి..పోరాటానికి అండగా ఉంటామని ప్రకటించలేకపోతోంది. దీనిపై ఏపీ రాజకీయవర్గాల్లోనే విస్మయం వ్యక్తమవుతోంది. పైగా ఇండోసోల్ కు మద్దతుగా వైసీపీకి చెందిన మీడియాలో ప్రచారం చేస్తుండటంతో మరింత షాక్‌కు గురి చేస్తోంది.

**- వైసీపీ హయాంలో ఇండోసోల్‌కు భారీగా భూముల కేటాయింపు**

నెల్లూరు జిల్లాలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ఇండోసోల్ అనే కంపెనీ కోసం. ఆ కంపెనీ సోలార్ ప్యానల్స్ తయారు చేస్తామని పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చింది. ఇందు కోసం ఎనిమిదివేలకుపైగా ఎకరాల కావాలని ప్రభుత్వాన్ని అడిగింది. ఈ భూములలో ఎక్కువ భాగం సారవంతమైన వ్యవసాయ భూములు, మూడు పంటలు పండే పచ్చటి పొలాలు, ఇవి స్థానిక రైతుల జీవనాధారంగా ఉన్నాయి. 2023లో, వైసీపీ ప్రభుత్వం ఇండోసోల్ కంపెనీకి ఈ భూములను కేటాయించేందుకు సిద్ధమయింది.

**- జగన్ బినామీ అని టీడీపీ ఆరోపణలు -అయినా అధికంగా భూముల కేటాయింపు**

జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఇండోసోల్‌కు భూముల కేటాయింపును తప్పు పట్టింది టీడీపీ. అది జగన్మోహన్ రెడ్డి బినామీ కంపెనీ అని ఆరోపణలు చేశారు. ఆ ప్రకారం ప్రభుత్వం మారగానే ఆ కంపెనీ ఒప్పందాలను రద్దు చేసి భూములను అప్పగించకుండా వెనుకడగు వేస్తారని అనుకున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం మరిన్ని భూములు కేటాయించి ఆశ్చర్యపరిచింది. ఈ భూసేకరణపై వివాదం రేగడంతో వైసీపీకి ఎలా స్పందించాలో అర్థం కావడం లేదు. తమ బినామీ కంపెనీ అని టీడీపీ నేతలు విమర్శించిన కంపెనీకే మళ్లీ ఎందుకు భూములు కేటాయించారని దమ్ముంటే రద్దుచేయాలని సవాల్ చేయాల్సిన వైసీపీ ఇప్పుడు భూ సేకరణ సరిగ్గా చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

**- పరిశ్రమ కోసమే మాట్లాడుతున్న వైసీపీ - రైతుల కోసం కాదు !**

ఇండోసోల్ కంపెనీపై ప్రభుత్వం కుట్ర చేస్తోందని గతంలో వైసీపీ ప్రభుత్వం కేటాయించిన భూములను ఎందుకు ఇవ్వరని సారవంతమైన భూములు ఎందుకు సమీకరిస్తున్నారని ప్రశ్నిస్తోంది. ఇప్పటికే ఐదు వందల కోట్లను ఇండోసోల్ కంపెనీ భూసేకరణకు ప్రభుత్వానికి కట్టిందని చెబుతున్నారు. కంపెనీ తరపున వకాల్తా పుచ్చుకుని వైసీపీ కి చెందిన మీడియా ప్రభుత్వానికి ప్రశ్నలు వేస్తోంది కానీ ఆ కంపెనీ పెట్టుబడులు రద్దు చేయాలని భూసేకరమ వద్దని మాత్రం చెప్పడం లేదు. ఇది విపక్ష పార్టీకి మైనస్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఇండోసోల్ కంపెనీ వైసీపీ అధినేత జగన్ కు దగ్గర వ్యక్తులదేనని అందరికీ ఓ అభిప్రాయం కలిగేలా చేస్తున్నాయి.

# పాక్ సైన్యం నమ్మిన బంటును నేను

పైగా గాయపడ్డారని ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. రాణా భారత్‌లో స్లీపర్ సెల్‌లతో సంబంధాలను కలిగి ఉన్నాడా, పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో అతనికి ఉన్న సంబంధాలు ఏమిటి అనే అంశాలపై కూడా దర్యాప్తు సంస్థ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాణా విచారణతో 26/11 దాడుల వెనుక ఉన్న పూర్తి కుట్ర, పాకిస్థాన్ ప్రభుత్వ సంస్థల ప్రమేయం వంటి వివరాలు వెలుగులోకి వస్తాయని భారత్ ఆశిస్తోంది. ఇది దాడుల బాధితులకు న్యాయం అందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది.

# మంథనిలో ప్రైవేట్ స్కూళ్ల పైసా దందా...

- నిలువునా దోచుకుంటున్న ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యం
- ప్రభుత్వ నియమ నిబంధనలు బేఖాతరు..
- అంతా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే...
- రాజు మారిన రాజ్యంలో తీరు మారడం లేదు
- ఎంఈఓ కు తెలిసి జరుగుతుందా ఈ దందా తెలియక జరుగుతుందా?




మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలో ప్రైవేట్ స్కూళ్ల దందా అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రవేట్ స్కూళ్లు విద్యార్థుల నుండి అందినకాడికి నిలువునా దోచుకుంటున్నాయి . దానర్జేనే ధ్యేయంగా ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యం పని చేస్తున్నాయి.ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు నడిపిస్తున్నాయి.ఇదంతా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే నడుస్తుందని ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి.రాజు మారిన రాజ్యంలో తీరు మారడం లేదనీ చర్చించుకుంటున్నారు.విద్యార్థులకు స్కూల్ ఐడి కార్డుల పేరిట వసూళ్ల దందా నడుస్తుంది.మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ పై విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం రాజు మారిన రాజ్యంలో తీరు మారడం లేదన్నట్లుగా ఉంది. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల తీరు మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ యాజమాన్యం తీరులో మాత్రం మార్పు రావడం లేదు .విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విద్యా సంవత్సరం పేరిట అనేక రకాలుగా వసూలు చేస్తున్నారు .విద్యార్థుల ఫీజులు నిర్ణయించే సమయంలోనూ పేరెంట్స్ కమిటీలను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకున్నారు.అనే వాదనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఐడి కార్డుల పేరిట ఒక్కొక్క విద్యార్థి నుండి వంద రూపాయలు వసూలు చేస్తున్నట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం పైన అసహనం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల పేరుతో విద్యార్థులకు డైరీ ని తామే ముద్రించి ఇస్తున్నామని ఒక్కో డైరీ కి ఎనభై రూపాయల వసూలు చేస్తున్నారు.పేరుకేమో మిషనరీ పాఠశాలగా గుర్తింపు పొంది ఆ పాఠశాలలో ఏ ఒక్క పేద విద్యార్థికి కూడా ఇంతవరకు ఉచిత విద్యను అందించిన దాఖలాలు లేవు అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఐడి కార్డులకు అధికంగా వసూలు చేయడం చాలా బాధాకరమని ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న మేరీ మీడియా ట్రిక్స్ హై స్కూల్ యాజమాన్యం తక్కువ డబ్బులకే ఐడి కార్డులు ముద్రించి ఇవ్వాలి. గాని ఐడి కార్డులు తయారు చేసే ఫోటోగ్రాఫర్స్ తో కుమ్మక్కై గతంలో తక్కువ డబ్బులకు ఐడి కార్డులను తయారుచేసిన స్థానిక ఫోటోగ్రాఫర్ల కు అవకాశం ఇవ్వకుండా క్వాలిటీ ఐడీ కార్డుల పేరు చెప్పి ఒక్కొక్క విద్యార్థి నుండి వంద రూపాయల వసూలు చేయడం చాలా బాధాకరమని మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్లో మొత్తం తొమ్మిది వందల మంది విద్యార్థులు ఉన్నారని తొమ్మది వందల మంది విద్యార్థులకు గాను తొంభై వేల రూపాయలు ఐడి కార్డుల పేరిట వసూలు చేస్తున్నారని ఆ వసూళ్లలో ఐడి కార్డులు తయారు చేసే వారికి ఎంత ఇస్తున్నారో కూడా తెలియకుండా యాజమాన్యం ఒక్కొక్క విద్యార్థి తల్లిదండ్రుల నుండి వంద రూపాయలు వసూలు చేయడం సర్వత్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఐడి కార్డుల తర్వాత స్కూల్ యాజమాన్యం శనివారం పేరిట స్కూల్ టీషర్ట్ ప్రింటింగ్ పేరిట కూడా డబ్బులు వసూలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఈ విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక విధాలుగా డబ్బులు వసూలు చేస్తున్న మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ తో ప్రైవేట్ స్కూళ్ల పై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్





వేములవాడ, (ప్రశ్న న్యూస్) బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధృవంగా అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడలో చెక్కపల్లి బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం 31 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని, ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా ఆమోదం తెలిపిందని” గుర్తు చేశారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున వర్గీకరణ అమలు చేయడం జరిగిందని తెలిపారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన రాష్ట్ర అబ్జర్వర్ రమణారావు




వేములవాడ,(ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల సంఖ్యను పెంపొందించడమే లక్ష్యంగా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నియమితులైన అబ్జర్వర్లలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అబ్జర్వర్‌గా నియమితుడైన వి. రమణారావు సోమవారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో పాటు వేములవాడ కళాశాల అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత విద్యార్థుల సంఖ్య, డ్రాప్‌ఔట్స్ స్థితిగతులు, ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన మార్గదర్శక సూచనలు అందించారు. విద్యార్థుల చేరికలు పెరిగేలా స్థానికతను ప్రోత్సహిస్తూ ప్రజలలో అవగాహన పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వై. శ్రీనివాస్,వేములవాడ ప్రిన్సిపాల్ సిహెచ్. శరత్ కుమార్, ఇల్లంతకుంట ప్రిన్సిపాల్ దేవరాజం, సిరిసిల్ల బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి,కోనరావుపేట ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, ముస్తాబాద్, గంభీరావుపేట్, చందుర్తి, రుద్రంగి కళాశాలల ఇంచార్జి ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. అదే విధంగా అధ్యాపకులు శేఖర్, జలపతి, మహేందర్, రవీందర్, జయభరత్ రెడ్డి, గోపి, సంతోష్, నరసింహామూర్తి, వెంకటేశ్వర్లు, అంజయ్య, మహేందర్ రెడ్డి, అశోక్, లత, మంగమ్మ, అరుణ, స్వప్న ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో అదనపు తరగతి గదుల నూతన భవనానికి శంకుస్థాపన



వేములవాడ/కరీంనగర్,(ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పాత ఆర్ట్స్ కాలేజీ సమీపంలో 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) అదనపు తరగతి



గదుల నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, డాక్టర్ మేడిపల్లి సత్యం, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్న దృక్పథంతో ప్రభుత్వం ఈ తరహా భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్ తరం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

## రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలి

కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అకస్మాత్తుగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై జవాబుదారితనం అవసరంభూభారతి రెవిన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తుల రిజిస్ట్రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్న రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కొల్చారం మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో భూ సర్వే రికార్డులు సర్వేపై ఆరా తీశారు. రికార్డు రూమ్ పరిశీలించి రికార్డులను భద్రపరిచే విధానం అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆదేశించడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాసిల్దార్ నాగ వర్ధన్ ఆర్ ఐ ప్రభాకర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా నారాయణ నాయక్

బాధ్యతలు స్వీకరించిన



మెదక్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా నారాయణ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వహించిన శంకర్ గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు సోమవారం మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న నారాయణ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో నారాయణ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్‌ను జిల్లాలోని విద్యుత్తు శాఖ డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు, ఏఈలు, అధికారులు, సిబ్బంది తదితరులు కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాకు రావడం ఆనందంగా ఉందని.విద్యుత్తు శాఖకు సంబంధించి అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఓటర్ జాబితా పకడ్బందీకి బిఎల్వోలకు పూర్తి స్థాయి శిక్షణ

- వేములవాడ రూరల్ తహసీల్దార్ : అబూ బాకర్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని బూత్ లెవెల్ అధికారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 24 మంది బిఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ఓటర్ జాబితా సక్రమంగా తయారు చేయాలని రూరల్ తహసీల్దార్ అబూ బకర్ సూచించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నాలుగు సెషన్లుగా బిఎల్వోల విధులు, ఓటర్ల నమోదు,మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై పిపిటీలతో పాటు రోల్ ప్లే ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆన్లైన్ అసెస్మెంట్ పరీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లీలారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలు, రమేష్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇటువంటి శిక్షణలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- “మాదిగల అభ్యున్నతే లక్ష్యం” - మండల అధ్యక్షులు : అక్కెనపల్లి ఉపేందర్



బోయినపల్లి,(ప్రశ్న న్యూస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని బోయినిపల్లి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు అక్కెనపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులు అక్కెనపల్లి ఉపేందర్ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించగా, అనంతరం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కెనపల్లి ఉపేందర్ మాట్లాడుతూ “మాదిగ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు, వారి హక్కుల కోసం గొంతెత్తిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సామాజిక న్యాయం కోసం సాగిన ఈ పోరాటం దేశవ్యాప్తంగా ప్రేరణగా నిలిచింది. కులపరమైన వివక్షను అధిగమించి మాదిగల అభ్యున్నతికి యువత ముందుకు రావాలి. ఉద్యమ విలువలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,యువజన విభాగం ప్రతినిధులు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఘనంగా నినాదాలు చేస్తూ మాదిగల ఐక్యతను ప్రతిబింబించే ర్యాలీ కూడా నిర్వహించారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా...

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ

- ప్రసాద్ కుటుంబానికి సత్యం పరామర్శ...
ప్రగాఢ సంతాపం... ఆర్థికసాయం అందజేత
- మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఎమ్మెల్యే సత్యం చొరవ





**బోయినిపల్లి/ సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ 9 రిపోర్టర్ గర్దాసు ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం సోమవారం ప్రసాద్ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి,ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి పక్షాన నిలిచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తక్షణ సహాయంగా రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తాము ఇవ్వగలిగినంత తోడ్పాటును ఎల్లప్పుడూ అందిస్తామని భరోసా కల్పించారు. అంతేకాక, జిల్లా కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ పరంగా ప్రసాద్ కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుగా సామాజిక బాధ్యతతో పనిచేసిన ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భవిష్యత్తులో వారి పిల్లల విద్యాభవిష్యత్తు సహా అన్ని అవసరాలకు అండగా నిలుస్తామని మేడిపల్లి సత్యం వెల్లడించారు.ఈ ఘటనతో ఆయన సేవా దాతృత్వం, మానవత్వం మరోసారి రుజువైంది.

# ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ దినోత్సవం

నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్) ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మెయిన్ రోడ్ ఆవరణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్, మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలో అట్టడుగు పేద వర్గాలకు వారి బ్రతుకుల్లో వెలుగులు నింపాలని లక్ష్యంతో గత 31 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగన్న నేతృత్వంలో ఉద్యమాలు చేసి సాధించిన వృద్ధులు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ పెంపు పథకాలే పేదల వైపు నిలబడ్డ నిజమైన పోరాటమని పేద మహిళల పై హత్యలు అత్యాచారాలు జరుగుతుంటే వాటిని నిర్మూలించాలనే పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ చట్టాలనూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించామని అదే విధంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ సాధించిన చరిత్ర మాదిగ దండోరా దేనని వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ హెచ్చింపు కై పోరాట చరిత్ర మందకృష్ణ మాదిగన్న ఉద్యమాన్ని మరువద్దని రాజకీయ పార్టీలకు ప్రజాస్వామ్య మేధావులకు విజ్ఞప్తి చేశారు ఈ దేశంలో అన్యాయంగా జైలు పాలు అయితే అట్టి ఉద్యమకారులను విడుదల చేయాలని పోరాట కార్యచరణ తీసుకొని ఉద్యమ నాయకులను విడుదల చేయించిన చరిత్ర మందకృష్ణ మాదిగ ఉద్యమ చరిత్రను మరవద్దని ఈ గ్రామంలోని ఆదివాసి ప్రజలు, దళితులు, మహాజన వాదులందరు మందకృష్ణ మాదిగన్న ఆలోచనలో మహాజన సోషలిస్టు రాజ్యాధికారాన్ని కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు అదేవిధంగామందకృష్ణ మాదిగన్న జన్మదిన మైన జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరంలో అడుగు పెట్టిన సంధర్భంలో ప్రతి మాదిగ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె లలో ఎమ్మార్పీఎస్ జెండా లను ఆవిష్కరించి గ్రామాలలో మాదిగ దండోరా పండుగలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వేల్పుల మల్లేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ మాదిగ వేల్పుల మనోజ్ మాదిగ వెంకటాపురం మండల సీనియర్ నాయకులు

వేల్పుల వెంకటేష్ మాదిగ అడ్డూరి రాములు మాదిగ వెంగళరావుపేట గ్రామ అధ్యక్షులు కోయిల ఆనంద్ మాదిగ వేల్పుల బాబురావు మాదిగ పాల్గొనడం జరిగింది.



# శాతవాహన సెమిస్టర్ పరీక్షల్లో

# జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల టాప్

-ఫలితాలను విడుదల చేసిన
విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ
అధికారి డా. సురేష్
-మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)
ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అటానమస్ హోదా పొందిన తరువాత నిర్వహించిన బిఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, కళాశాలలో ఆమోదించిన తర్వాత విడుదల చేశారని జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. మొత్తం 225 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 158 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తంగా కళాశాల ఉత్తీర్ణత శాతం 70.22 ఉందని, బి.ఏ.లో 77.78, బి.కాం.లో 58.33 , బి.ఎస్సి లైఫ్ సైన్సెస్ లో 95.45, బి.ఎస్సి ఫిజికల్ సైన్స్ లో 69.57 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ముఖ్యంగా హిందీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ మొదలగు విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించినందుకు వారిని అభినందించారని తెలిపారు. ఈ ఫలితాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇతర శాతవాహన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలు సాధించిన పరీక్షల ఫలితాల కంటే మెరుగ్గా ఉన్నాయని తెలియజేస్తూ, అటానమస్ హోదా వల్ల ఫలితాల్లో కళాశాల గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణను విజయవంతం చేసిన పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ టీ. ప్రమోద్ కుమార్, డా. వి. వరప్రసాద్,ఎన్ సంగీత రాణి, సహకరించిన వివిధ సబ్జెక్టుల విభాగాధిపతులకు అభినందనలు తెలియజేశారు. పరీక్షల ఫలితాలు కళాశాల వెబ్సైట్లో అందుబాటులో ఉంటాయన్నారు.అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకుగాను జగిత్యాల ప్రభుత్వ మహిళా అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, ప్రిన్సిపాల్ తదితరులకు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్ అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల పక్షాన వారిని సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అకాడమిక్ కో-ఆర్డినేటర్ కె. రామచంద్రం, వైస్ ప్రిన్సిపల్ జి. చంద్రయ్య, ఐ.క్యు.ఏ.సి కో-ఆర్డినేటర్ డా. ఎన్. వాసవి, టి.యస్. కె.సి. సమన్వయకులు జి.నీరజ, అధ్యాపకులు

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతన్నలకు

## అండగా నిలిచిన కాంగ్రెస్ గవర్నమెంట్



ములుగు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండలంలో మొక్కజొన్న రైతులకు గత ఏడాది విత్తనాలు సరిగా లేక పంట నష్టపరిహారం జరగి రైతులు ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు ఆత్మహత్యలు చేసుకోవద్దు విత్తనాలు తయారీ కంపెనీలతో మాట్లాడి నష్టపరిహారాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతిని మనం కాపాడితే

## ప్రకృతి మనల్ని కాపాడుతుంది

ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు
చేపడతాం:మంత్రి సీతక్క



ములుగు (ప్రశ్న న్యూస్) ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణము అంచనా విలువ రూ 55.00 లక్షల పనులను, ఎన్ హెచ్ 163 చిన్నబోయినపల్లి నుండి పెద్ద వెంకటాపూర్ వరకు ఒక కోటి 60 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం, షాపల్లి గ్రామం లో 70 లక్షల నిధులతో అంతర్గత సి సి రోడ్డు నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి శంకుస్థాపన చేశారు. చిన్నబోయిన పల్లి నేషనల్ హైవే రోడ్డు మార్గంలో వనమహోత్సవం లో భాగంగా కలెక్టర్ తో కలసి మంత్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. దశలవారిగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీర భద్రం, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం

## చేసి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ

- డబల్ పురం పరశురాం మాదిగ
- ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు, ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల ఇన్చార్జి డబిల్ పురం పరశురాం మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణతో పాటు సబ్బండ వర్గాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటంలో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వృద్ధులకు వితంతువులకు రూ.2 వేల పెన్షన్, వికలాంగులకు రూ.4 వేల పింఛన్, మనిషికి ఆరు కిలోల బియ్యం సాధించి పెట్టిన పోరాట ఘనత ఎమ్మార్పీఎస్ కే సొంతమవుతుందన్నారు. 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన మేడ్చల్ మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మేడ్చల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్పీఎస్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్, పాతూరి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సాటే నరేందర్, మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాంచందర్, మండల మాదిగ మాజీ అధ్యక్షులు యాదయ్య, మేడ్చల్ కో- ఇంచార్జి జీడిపల్లి శివకుమార్, జిల్లా యువసేన ఉపాధ్యక్షులు వై.బాలనర్సింహా, ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి జీ. రామకృష్ణ, వై.బాలకృష్ణ, జి. రాజకుమార్, ఆనంద్, బాబు, డి.శంకర్, మధుసూదన్, శ్రీను, పద్మారావు, మహేష్, రాజారాం, వై. నర్సింగరావు, రమేష్, నరేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆలయ ఉద్యోగి “నేరెళ్ళ పురుషోత్తం” ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,విజయ్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన

## తహసీల్దార్, కమీషనర్‌లకు సన్మానం

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో కృషి
చేయాలి : ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జే.కే హరినాథ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం మేడ్చల్ నూతన తహసీల్దార్ వీరనాల భూపాల్, నూతన పురపాలక సంఘం కమీషనర్ చంద్ర ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ ప్రాంత అభివృద్ధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ ఆకాంక్షించారు. స్థానిక సమస్యలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులకు సమాచారం అందించడంలో ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఎం.మురళీధర్, ఆర్.మల్లారెడ్డి, జి.శివ కుమార్, జి.పరమేష్, సంగయ్య, లక్ష్మణ్, భాస్కర్,వెంకట్ రెడ్డి, క్రాంతి కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## రాజన్న సేవలో ...కేంద్ర మంత్రి

## బండి సంజయ్ సతీమణి అపర్ణ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,కోడెమొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేదోక్త ఆశీర్వచనాలు అందించారు.ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్ .రాజేందర్, గొట్టం గిరి,తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

## భయం భయంతో వాహనదారులు




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు బాస్ రేగడిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది.బాసు రేగడి నుండి గండి మైసమ్మ కు వెళ్లే ప్రధాన రహదారిలో మెగా ఇంజనీర్ కంపెనీకి వెళ్లే 11 కెవి విద్యుత్ స్తంభం రోడ్డుపైకి వంగి ప్రమాదకరంగా ఉంది. ఏ క్షణాన కింద పడుతుందో నన్న భయంతో అటుగా వెళ్తున్న వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ విద్యుత్ స్తంభంతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని వెళ్తున్నారని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు.మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని, విద్యుత్ శాఖ ఏ ఈ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని కుండ భానుచందర్ కోరారు.ఈ రోడ్డు వైపు నుండి ఎం ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, హితం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మనమత్తులు చేయాలని విద్యుత్ అధికారుల ను కోరారు.

# 10 గంటల పని జీఓ కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఉంది సీఐటీయూ మేడ్చల్ మండల నాయకుడు నరేష్

- మెడిసిటీ ఆస్పత్రి, శ్రీరామ స్పిన్నింగ్ మిల్ కార్మికుల ఆగ్రహం
- సీఐటీయూ ఆధ్వర్యంలో జీఓ కాపీల దగ్ధం



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధానం జీఓ కాపీని సీఐటీయూ ఆధ్వర్యంలో మెడిసిటీ ఆస్పత్రి, శ్రీరామ స్పిన్నింగ్ మిల్ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల నాయకుడు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని తీసుకువస్తూ జీఓను రిలీజ్ చేశారని ఈ జీఓను వ్యతిరేకిస్తున్నామని, ఈ జీఓ కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఉందని ఎక్కువ గంటలు పని చేయించుకుని తక్కువ వేతనం ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కంపెనీ యజమానులకు వత్తాసు పలికే విధంగా తీసుకువచ్చిన జీఓను శ్రీరామ స్పిన్నింగ్ మిల్స్, మెడిసిటీ సీఐటీయూ యూనియన్ ల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర్సింగ్ రావు, దేవేందర్, యాదగిరి, దేవమ్మ, తస్లిమ్ బేగం, లక్ష్మణ్, బాణ్య, కృష్ణ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను కలిసిన బీజేపీ నాయకులు

- స్థానిక ప్రజా సమస్యలపై అధికారులతో చర్చ



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పురపాలక సంఘం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పురపాలక సంఘం కమీషనర్ చంద్ర ప్రకాష్, తహసీల్దార్ వీరనాల భూపాల్ లను మేడ్చల్ పురపాలక సంఘం బీజేపీ అధ్యక్షురాలు జేకే శైలజహరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు జేకే శైలజహరినాథ్ పురపాలక సంఘం పరిధిలోని పలు అభివృద్ధి పనులు, ముఖ్యమైన ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి బీజేపీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, స్థానిక సంస్థల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ముందుకు వెళ్తామని పురపాలక సంఘం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం బీజేపీ సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురళీధర్ గుప్త, తెలంగాణ రాష్ట్ర బీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి కాలేరు రామోజీ వంజరి, మేడ్చల్ పురపాలక సంఘం బీజేపీ ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ, విజయ్ వంజరి, సర్వేశ్వర రెడ్డి, మైసరి రాజు వంజరి, లవంగ శ్రీకాంత్, దోసడి రామచంద్ర రెడ్డి, బట్టు నాగేశ్వర్ రావు, అవినాష్ చారీ, రాగం అర్జున్, రతన్ రాథోడ్, బండి విష్ణు గౌడ్, సాకరబోయిన వెంకటేష్, మామిళ్ళ నర్సింగ్ రావు, డి.సాయి, గోపు నాగరాజు, జాకట బాబురాజు, సాదామణి నరేందర్, అర్జున్, దగ్గు రాజు, బొక్క సురేందర్ రెడ్డి, బచ్చు కృష్ణప్రియమల్లారెడ్డి, మల్లాది హేమలత రెడ్డి, అనిత, శోభా, పికెట్ మల్లిఖార్జున్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ా

# ఝరికోన మడుగులో యువకుడు గల్లంతు




**రాయచోటీ** స్నేహితులతో కలిసి సరదాగా ఝరికోనకు వెళ్లి మడుగులో యువకుడు గల్లంతయ్యాడు. సోమవారం వెలుగుచూసిన ఘటనపై వివరాలు.. రాయచోటికి చెందిన ఉస్మాన్, శెట్టిపల్లికు చెందిన ఎనిమిది యువకులతో కలిసి ఆదివారం ఝరికోన ప్రాజెక్టుకు వెళ్లారు. ఈత కొడదామని యువకులు దిగారు. వారిలో ఉస్మాన్ గల్లంతయ్యాడు. మిగితా నలుగురు యువకులు బయటకొచ్చి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి రాత్రి వరకు గాలించిన మృతదేహం లభించలేదని తెలిపారు

# ఉపాధి కోల్పోయిన గుమస్తాలకు ప్రభుత్వమే భరోసా కల్పించాలి

- జిల్లా సీఐటీయూ డిమాండ్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి లో భాగంగా పట్టణంలోని కిరాణా,బట్టల,బెల్లం వ్యాపార దుకాణాల్లో గత మూడు దశాబ్దాలుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్న గుమస్తాలు తాజా అభివృద్ధి కార్యక్రమాలతో ఉపాధిని కోల్పోయారు.దేవాలయం నుంచి బ్రిడ్జి వరకు నిర్మించనున్న 80 ఫీట్ల రోడ్డు ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వాధీనంలో ఉన్న పలు దుకాణాలను కూల్చివేయడం జరిగింది.దీనితో ఆ దుకాణాల్లో పని చేస్తున్న గుమస్తాలు నిరుద్యోగులు కావడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురయ్యారు. వీరిలో చాలామంది స్వంత ఇల్లు లేకుండా,వ్యవసాయ భూములు లేని నిరుపేద కుటుంబాలకు చెందినవారని, ఉపాధి లేక రోడ్డుపై నెట్టుకోలేని పరిస్థితిలోకి వెళ్లిపోయారని జిల్లా సీఐటీయూ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని, తిరిగి ఈ గుమస్తాలకు వేములవాడ దేవాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే గుమస్తాలను గుర్తించి, ఆలయంలో నిర్వాహక బాధ్యతలలో భాగస్వామ్యంగా పనిచేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమాటి ఎల్లారెడ్డి, నాయకులు జల శ్రీధర్, మాసం సురేష్ పాల్గొన్నారు. అలాగే బాధిత గుమస్తాలు సాయి, ప్రకాష్, శివ, ప్రభాకర్, అంకుష్, కనకయ్య, కళ్యాణ్, దేవరాజ్, బాబు తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించినా మండల అధ్యక్షులు కొయ్యల మొండి .



మంథని ( ప్రశ్న న్యూస్)ఎమ్మార్పీఎస్ పార్టీ స్థాపించి 31 సంవత్సరం కావస్తున్న సందర్భంగా ధర్మారంలో జెండా ఎత్తిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొయ్యల మొండి జెండా ను ఎగరవేశారు. ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి జీవోను అమలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఆర్పి ఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతున్నా ము. ఈ కార్యక్రమంలో కొయ్యల బాపూ, అడ్లూరి రాజయ్య, ముత్యాల దుర్గయ్య , జనగామ సడవలి, తోటపల్లి మహేష్, కొయ్యల నరేందర్, తోకల సతీష్, అడ్లూరి రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంగరాజు,వేములవాడ అర్బన్ మండలం, చింతల్ ఠాణా గ్రామానికి చెందిన చొక్కాల అంజవ్వలను సోమవారం పరామర్శించారు. గంగరాజు ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్‌కు గురయ్యారు,అంజవ్వ అనారోగ్యంతో బాధపడుతూ చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిద్దరినీ ప్రత్యక్షంగా చూసిన చల్మెడ, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలంటూ వైద్యులకు సూచనలు ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలంటూ ఆయన ఆకాంక్షించారు.

# న్యాయవాదులు జాహ్నవిని ఆదర్శంగా తీసుకోవాలి

- వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి : అనిల్ జాదవ్
- జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన జాహ్నవికి వేములవాడ బార్ అసోసియేషన్ సన్మానం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన సంకెపల్లి జాహ్నవి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ బార్ అసోసియేషన్ నుంచి జూనియర్ సివిల్ జడ్జిగాఎంపికైన జాహ్నవికి అభినందనలు తెలిపారు. ఆమె విజయంతో బార్ సభ్యులందరి ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని,ఇది అందరికీ గర్వకారణమన్నారు. ఆసక్తిగల జూనియర్, సీనియర్ న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రేరణ పొందాలని, వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.జాహ్నవిని ఆదర్శంగా తీసుకుని మరికొందరు న్యాయవాదులు కూడా జడ్జీలుగా,ప్రభుత్వ న్యాయవాదులుగా (పీపీలు) ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో హరితహారానికి అధిక ప్రాధాన్యత

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు : నిమ్మశెట్టి విజయ్-రామతీర్థపు రాజు
- వేములవాడలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ దశాబ్ద సంబురాలు
- మొక్కలు నాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన హరితహారం పథకానికి పది సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో వేములవాడ నియోజకవర్గం హరిత సేన ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిత సేన జిల్లా ఇంచార్జి కమల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వేములవాడ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాట్లాడుతూ హరిత హారం పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని,మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు కేసీఆర్ తీసుకువచ్చిన ఈ పథకం గ్రామాల నుంచి పట్టణాల వరకు విస్తరించి, రాష్ట్రమంతటా పచ్చదనం అందించిందని పేర్కొన్నారు."మొక్కలు నాటితేనే సమయానికి వర్షాలు కురుస్తాయి. భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ఆక్సిజన్ కావాలంటే ఇప్పుడు మొక్కలు నాటాలి. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక మొక్కల పెంపుపై ఎలాంటి ప్రాధాన్యత కనిపించడం లేదు. నర్సరీలలో మొక్కలు ఆగిపోయాయి. అందుకే మేము బీఆర్ఎస్ పార్టీ తరపున తిరిగి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం" అని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కందుల క్రాంతి కుమార్,వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోపు గణేష్, బియ్యాల ప్రమోద్, హరిత సేన వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి నీరటి కుమార్, పట్టణ ఇంచార్జి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటి-సంరక్షించాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్: బోయిని ఎల్లేష్ యాదవ్
- కోరెం గ్రామ శివారులో ఘనంగా వనమహోత్సవం
- మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని కోరెం గ్రామ శివారు ప్రాంతంలోని కొండపోచమ్మ ఆలయ రహదారి పక్కన సోమవారం వనమహోత్సవం-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలంటూ ఈ సందర్భంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, మండల ప్రత్యేక అధికారి,తహసీల్దార్ నారాయణ రెడ్డి,ఎంపీడీఓ భీమా జయశీల,ఏపీఓ సబిత, కోరెం గ్రామ పంచాయతీ కార్యదర్శి,టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్లపల్లి వేణుగోపాల్,మాజీ ఎంపిటిసి అక్కెనపల్లి ఉపేందర్,కొలుపుల ప్రవీణ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ప్రజాప్రతినిధులు,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

- విద్యాశాఖ మంత్రిని నియమించాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా



వేములవాడ/సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్) తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీగా ధర్నా నిర్వహించారు. అనంతరం ఏ.ఓ.కు వినతిపత్రం




అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్, కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా రూ. 8,158 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. కళాశాల యాజమాన్యాలు బలవంతంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. "13 లక్షల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలల్లో ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన, సభ్యులు శివ, రాకేష్, దినేష్, జశ్వంత్, వినయ్ ,అరుణ్, శివ సాయి, మధు, అక్షయ్, మనీషా, రుచిత,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# టెంప్టింగ్ ప్రమోషన్లు ఫలితాన్ని ఇస్తాయా



జనాన్ని థియేటర్లకు రప్పించాలంటే చిన్న సినిమా నిర్మాతలకు తల ప్రాణం తోకలోకి వస్తోంది. ఎంత వెరైటీగా ప్రమోషన్లు చేసినా సరే చాలా చోట్ల మార్నింగ్ షో వేయించడం పెద్ద సవాల్ అయిపోయింది. మొదటి రోజు మొదటి ఆటకు కనీసం పది మంది లేక బుకింగ్ కౌంటర్లు మూసేస్తున్న దాఖలాలు ఈ మధ్య ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వర్జిన్ బాయ్స్ టీమ్ కొత్తగా ఆలోచించింది. టికెట్లు కొన్నవాళ్ళలో పదకొండు మందికి లక్కీ డ్రా ద్వారా ఐఫోన్లను అందజేయబోతున్నారు. అంతే కాదు షో రన్ అవుతున్న టైంలో పైన్నుంచి డబ్బులు విసిరేస్తారట. సీట్లలో కూర్చున్న జనాల మీద పడితే వాళ్ళ అదృష్టం. ఐఫోన్ ఐడియా బాగుంది కానీ మరీ నోట్లు విసిరేయడం కొంచెం అటుఇటుగా అనిపిస్తోంది. ఎందుకంటే ఆడియన్స్ ఈ నోట్ల కోసం గొడవలు పడితే లేనిపోని ఇబ్బంది. ఎంత కరెన్సీ వేస్తారనేది చెప్పడం లేదు. అయిదు వందల నోట్లా లేక యాభై వందా అనేది వేచి చూడాల్సి ఉంటుంది. ఒకరకంగా చూసుకుంటే ఈ పబ్లిసిటీ ఏదో వర్కౌట్ అయ్యే ఛాన్స్ లేకపోలేదు. ఎలాగూ టైటిల్ ని బట్టి చూస్తే ఇది పూర్తిగా యూత్ ని టార్గెట్ చేసుకున్న సినిమా కాబట్టి కాలేజీ పిల్లలు వస్తారు.

పైగా ఐఫోన్, ఫ్రీ మనీ అంటే టెంప్ట్ కాకుండా ఉంటారా. ఒకవేళ ఇది కనక మంచి ఫలితం ఇస్తే కనక ఇతర ప్రొడ్యూసర్లు ట్రై చేయొచ్చు. ఇలాంటివి గతంలోనూ కొన్ని జరిగాయి. మొదటి రోజు బెనిఫిట్ షో ఉచితంగా ప్రదర్శించడం, మహిళలకు ఫ్రీ ఆటలు, ఒక టికెట్ కొంటే మరొకటి ఫ్రీ, విలన్ ఎవరో కనుక్కుంటే పది వేల రూపాయల గిఫ్ట్, వంద రూపాయలకే బాల్కనీ ఇలా రకరకాలుగా పబ్లిక్ ని రప్పించే ప్రయత్నాలు చాలా జరిగాయి. ఇప్పుడు వర్జిన్ బాయ్స్ వేసిన స్ట్రాటజీ ఎలాంటి ఫలితం ఇస్తుందో చూడాలి. జూలై 11 నుంచి ఘాటీ తప్పుకోవడంతో వర్జిన్ బాయ్స్ తో పాటు సుహాస్ ఓ భామ అయ్యో రామాకు మంచి ఛాన్స్ దొరికింది. హరిహర వీరమల్లు వచ్చే దాకా రెండు వారాల గ్యాప్ దొరుకుతుంది కాబట్టి ఆ ఛాన్స్ వాడుకోవడానికి ట్రై చేస్తున్నాయి.

# కుటుంబాన్ని చాలా మిస్ అవుతున్న రష్మిక

## ఏడాదిన్నర నుండి ఇంటికే వెళ్లలేదు..



పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది రష్మిక . ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళు .. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది%ō% సెలవు దొరక్క ఏడుపొస్తుంది.కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటుంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది.ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి" అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు పెడుతున్నారు.

# మళ్ళీ మాట తూలారు



సీనియర్ మోస్ట్ హీరో కం కమెడియన్ రాజేంద్ర ప్రసాద్ తన ప్రసంగంలో దొర్లుతున్న తప్పుల వల్ల అవతలి వాళ్ళకే కాదు తనకు తాను ఎంత డ్యామేజ్ చేసుకుంటున్నారో చూసుకోవడం లేదు. ఎస్వి కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలో ఆలీని, రాబిన్ హుడ్ ఈవెంట్ లో డేవిడ్ వార్నర్ ని సంబోధించిన తీరు వివాదాలు తీసుకొచ్చింది. తర్వాత ఆయన క్షమాపణ చెప్పడం, ఇంకెప్పుడు రిపీట్ చేయనని హామీ ఇవ్వడం జరిగిపోయాయి. తాజాగా అమెరికాలో జరుగుతున్న తానా సభల్లో తనను తాను పొగుడుకునే క్రమంలో మళ్ళీ పొరపాట్లు చేయడం మరోసారి హాట్ టాపికయ్యింది. కాకపోతే ఈసారి ఇంటర్నేషనల్ లెవెల్లో. స్పీచ్ లో భాగంగా మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు ప్రస్తావన తెచ్చిన రాజేంద్రప్రసాద్ ఆయన కేసులు, సూట్ కేసుల్లో ఉన్నప్పుడు తన సినిమాలు చూసే స్వాంతన పొందేవారని చెప్పడం అందరిని ఆశ్చర్యపరిచింది. అప్పుడెప్పుడో దివంగత సి నారాయణరెడ్డిగారు ప్రతి తెలుగు ఇంట్లో మంచం, కంచం లాగా రాజేంద్రప్రసాద్ ఉంటాడని గర్వంగా చెప్పడం కొంచెం సోత్కర్షగానే అనిపించింది. నిమ్మకూరులో ఎన్టీఆర్ ఇంట్లో తాను పుట్టడం , తానా అసోసియేషన్ పుట్టిన 1977లోనే తన కెరీర్ మొదలయ్యిందని చెప్పుకోవడం, సత్య సాయిబాబా జుత్తు మీద జోకు వేయడం చాలా మందికి ఇబ్బందికరంగా అనిపించింది. కెరీర్ లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన రాజేంద్ర ప్రసాద్ ఇలా మాట్లాడ్డం కొత్త కాకపోయినా అంత పెద్ద వేదిక మీద ఇలాంటి స్పీచ్ ఇవ్వడం మీద సర్వత్రా కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ ఆర్టిస్టుల్లో చాలా బిజీగా ఉన్న వాళ్లలో ఈయన ముందు వరసలో ఉన్నారు. ఇలాంటి టైంలో మరింత హుందాగా ఉండాలి తప్ప అనవసరంగా వేరొకరు వేలెత్తి చూపేలా ఉండకూడదు. ఒకప్పుడు ఎన్నో క్లాసిక్స్ ఇండస్ట్రీకి అందించిన మాట వాస్తవమే కానీ అవి లేకపోతే పరిశ్రమ ఏమైపోయేదో అన్న రేంజ్ లో చెప్పుకోవడం సరికాదు. మొత్తానికి పెద్దాయన మరోసారి జనం నోళ్ళకు పని చెప్పారు.

# మాటకు కట్టుబడి..

## 'ఫేక్'కు దూరంగా దిల్ రాజు



సినిమాల కలెక్షన్లు మాత్రమే కాదు.. వాటి టీజర్లు, ట్రైలర్లకు యూట్యూబ్‌లో వచ్చే వ్యూస్, లైక్స్ కూడా ఫేక్‌గా మారిపోయిన రోజులు ఇవి. ప్రమోషన్ల టైంలో సినిమా కోసం ప్రేక్షకులు ఊగిపోతున్నట్లుగా ఒక భ్రమ కల్పించడానికి నిర్మాతలు డబ్బులు ఖర్చు పెట్టుకుని చేసే ఫేక్ ప్రచారాలు ఈ మధ్య విసుగు పుట్టించేస్తున్నాయి. ఇక సినిమా రిలీజ్ రోజు వదిలే కలెక్షన్ల పోస్టర్లు, పెట్టే ప్రెస్ మీట్ల సంగతి సరేసరి. ఈ ఒరవడి రోజు రోజుకూ శ్రుతి మించి జనాలు దేన్నీ నమ్మలేని పరిస్థితి వచ్చేసింది. ఈ నేపథ్యంలో అగ్ర నిర్మాత దిల్ రాజు ఇటీవల కఠిన నిర్ణయం తీసుకున్నారు. తన సినిమాల ప్రోమోలకు వ్యూస్, లైక్స్ కోసం డబ్బులు పెట్టడం మానేశారు. అంతే కాక కలెక్షన్ల విషయంలోనూ ఇకపై ఫేక్ ప్రచారాలు వద్దని నిర్ణయించుకున్నారు. 'గేమ్ చేంజర్' సినిమా డే-1 కలెక్షన్ల పోస్టర్ ఎంత దుమారం రేపిందో తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'తమ్ముడు' సినిమా నుంచి ఆయన ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. 'తమ్ముడు' సినిమా రెండు ట్రైలర్లకు యూట్యూబ్‌లో వచ్చిన వ్యూస్, లైక్స్ అన్నీ ఒరిజినలే. నితిన్ గత చిత్రం 'రాబిన్ హుడ్'కు వచ్చిన వ్యూస్, లైక్స్‌లో 'తమ్ముడు'కు నాలుగో వంతు కూడా రాకపోవడం గమనార్హం. దీన్ని బట్టే 'తమ్ముడు'కు వచ్చిన వ్యూస్, లైక్స్ అన్నీ ఒరిజినల్ అన్నది స్పష్టం. ఇదే ఒరవడిని 'తమ్ముడు' రిలీజ్ రోజు కూడా కొనసాగించారు రాజు. సినిమాకు నెగెటివ్ టాక్ వచ్చింది.

# పాత రోజుల్లోకి నితిన్



జయం, దిల్, సై.. కెరీర్ ఆరంభంలోనే మూడు సక్సెస్‌లు పడ్డాయి. దీంతో నితిన్ ఎక్కడికో వెళ్లిపోతాడనే అంచనాలు కలిగాయి. ఆ తర్వాత డజనుకు పైగా ఫ్లాపులు ఎదురవడంతో తన పనైపోయిందనే అనుకున్నారంతా. కానీ ఆ పరిస్థితుల్లో కూడా అతను ఓపిగ్గా ఎదురు చూశాడు. 'ఇష్క్' లాంటి కల్ట్ మూవీతో బలంగా బౌన్స్ బ్యాక్ అయ్యాడు. ఆ తర్వాత కూడా మధ్య మధ్యలో ఫ్లాపులు పడుతున్నా.. అప్పుడప్పుడూ ఓ హిట్ కొడుతూ కెరీర్‌ను బాగానే ముందుకు నడిపించాడు. ఏకంగా త్రివిక్రమ్ లాంటి పెద్ద దర్శకుడితో 'అఆ' సినిమా చేసి పెద్ద హిట్ కొట్టడంతో తనకు తిరుగులేదనే అనిపించింది.కానీ తర్వాత నితిన్ సరైన సినిమాలను ఎంచుకోక ఎదురు దెబ్బలు తప్పట్లేదు. ముఖ్యంగా 'భీష్మ' తర్వాత నితిన్‌కు హిట్ అన్నదే లేదు. ఒకటి.. రెండు.. మూడు.. ఇలా తన ఫ్లాపుల జాబితాలో ఒక్కో నంబర్ యాడ్ అవుతూ పోతోంది. ఎంతకీ సక్సెస్ మాత్రం దక్కట్లేదు. ఓటీటీలో రిలీజై ఆశించిన స్పందన తెచ్చుకోని 'మ్యాస్ట్రో'తో కలిపితే అతను ఇప్పటికే అరడజను ఫ్లాపులు ఎదుర్కొన్నాడు. కొన్ని నెలల కిందటే 'రాబిన్ హుడ్' రూపంలో పెద్ద షాక్ తగిలింది. 'తమ్ముడు'తో అయినా పుంజుకుంటాడని అనుకుంటే.. అదీ నిరాశపరిచింది. దీంతో పోలిస్తే 'రాబిన్ హుడ్'యే ఎంతో నయం అని జనం అంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. తొలి షోతోనే ప్రేక్షకుల తిరస్కారానికి గురైన 'తమ్ముడు'.. వీకెండ్లో కూడా చాలా కష్టంగా నడుస్తోంది. 'భీష్మ' తర్వాత వరుసగా నితిన్‌కిది ఏడో ఫ్లాప్ కావడం గమనార్హం. ఒకప్పుడంటే నితిన్ ఎలాగోలా నెట్టుకొచ్చాడు కానీ.. ప్రస్తుత పరిస్థితుల్లో వరుసగా ఇన్ని ఫెయిల్యూర్లు అంటే చాల్లా కష్టం. ఈ ఫ్లాపుల పరంపర చూశాక అందరికీ నితిన్ పాత రోజులు గుర్తుకు వస్తాయి. అప్పట్లో మాదిరి డజను ఫ్లాపులు ఎదురైనా తట్టుకుని నిలబడడం తేలిక కాదు. ప్రస్తుతం ఒక సినిమా ఫెయిలైతే నష్టం భారీగా ఉంటోంది. నిర్మాత కుదేలైపోతున్నాడు. ఇప్పటికే 'తమ్ముడు'తో దెబ్బ తిన్న రాజు.. మళ్లీ నితిన్‌తో 'యల్లమ్మ' తీయడానికి రెడీ అవుతున్నాడు. మరి ఆ చిత్రంతో అయినా నితిన్‌కు ఓ విజయం దక్కి అతను మళ్లీ లేచి నిలబడతాడేమో చూడాలి.



# 'కుబేర'... ఇదే టాప్

ఈ రోజుల్లో కొత్త సినిమాల జోరంతా వీకెండ్ వరకే. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు కూడా వారాంతం తర్వాత డల్ అయిపోతుంటాయి. ఇంకో వీకెండ్ వచ్చేసరికి మళ్లీ కొత్త సినిమాలు వస్తాయి. అవి లీడ్ తీసుకుంటాయి. ముందు వారం వచ్చిన సినిమా చల్లబడిపోతుంటుంది. ఐతే ఈ వీకెండ్లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కొత్త సినిమాకు ఆక్యుపెన్సీలు అంతంతమాత్రంగా ఉన్నాయి. గత వారం వచ్చిన సినిమాకు కూడా స్పందన గొప్పగా లేదు. కానీ రెండు వారాల ముందు రిలీజైన సినిమానే లీడ్ తీసుకుంటుండడం విశేషం. ఆ చిత్రమే.. కుబేర. ఈ సినిమా రిలీజై రెండు వారాలు దాటినా.. బాక్సాఫీస్ దగ్గర ఇంకా స్ట్రాంగ్‌గా సాగుతోంది. వీక్ డేస్‌లో ఆక్యుపెన్సీలు పెద్దగా లేవు కానీ.. వీకెండ్ వచ్చేసరికి ధనుష్-నాగ్‌ల సినిమా ,రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది. ముఖ్యంగా మల్టీప్లెక్సుల్లో ఈ సినిమాకు స్పందన బాగుంది. ఈ వీకెండ్లో రిలీజైన 'తమ్ముడు' సినిమాకు పూర్తిగా నెగెటివ్ టాక్ తెచ్చుకోవడంతో తొలి రోజు నుంచే డల్లుగా నడుస్తోంది. శని, ఆదివారాల్లో వసూళ్లు ఆశాజనకంగా లేవు. సినిమా రిజల్ట్ ఏంటో అర్థమైపోయాక నిర్మాత దిల్ రాజు దీన్ని పుష్ చేయడానికి ప్రయత్నించట్లేదు. ఇక గత వారం రిలీజైన 'కన్నప్ప' తొలి వీకెండ్ తర్వాత బాగా డౌన్ అయిపోయింది. మళ్లీ ఆ సినిమా పుంజుకోలేదు. వీకెండ్ వచ్చాక కూడా 'కన్నప్ప' ఆక్యుపెన్సీల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ రెండు చిత్రాలనూ వెనక్కి నెట్టి పాత చిత్రమైన 'కుబేర' లీడ్ తీసుకోవడం విశేషమే. ఐతే తమిళంలో మాత్రం 'కుబేర' తొలి వీకెండ్ తర్వాత వాషౌట్ అయిపోయింది. అక్కడ డిజాస్టర్ అయిన సినిమా.. తెలుగులో మాత్రం సూపర్ హిట్ రేంజిని అందుకుంది.

## మందకృష్ణ మాదిగకు జన్మదిన

# శుభాకాంక్షలు తెలిపిన కీర్తి హర్ష



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంద బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ ఆయనను కలిసి శాలువా, గజ మాల తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హన్మంతు ముదిరాజ్, రాజకుమార్ నేత , భిక్షపతి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ




నాచారం (ప్రశ్న న్యూస్) నాచారం లోని కార్తికేయనగర్ అడ్డవద్ద భవన కార్మిక జేఏసీ ఆధ్వర్యం లో జూలై 9 న నిర్వహించే సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. భవన కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, జేఏసీ సంస్థల ఫౌండర్ నల్లా రాధాకృష్ణ, హాజరవ్వగా.. అతిధులుగా మాజీ కౌన్సిలర్ రామ్ కోటేశ్వర రావు కనుకుంట్ల విజయ్ కుమార్, కరాటే శ్రీరామ్, టి రాజబాబు, గద్ద యుగేందర్, కొరపాక అంజి, వీరన్న, సైదులు, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అవగాహనపై టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహణ



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. సారియా అంజూమ్ ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వెంకటాపూర్ ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి సూపర్వైసర్ మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు. టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 135 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 25 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 30 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్ రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. సారియా అంజూమ్, టి. బి. సూపర్వైజర్, జి. మహిపాల్ ఎస్ టి ఎస్, హెచ్ ఎస్ పద్మ, ఎం ఎల్ హెచ్ పి లక్ష్మి ప్రసన్న, చైతన్య, ఏన్ఎంలు స్వప్న , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా ఒక ఇంటిని కూల్చారు

**- మరో ఇంటిలో నుండి వెళ్లిపొమ్మంటూ వేధిస్తున్నారు**

**- కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశం**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటి అడుగు స్థలాన్ని, అక్రమంగా వ్యవసాయ భూమి క్రింద రిజిస్ట్రేషన్ చేసిన , చేయించుకున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంజయ్ కుమార్ ఝూ ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే దుర్గం విజయ్ బాబు వెంకటాపూర్ గ్రామ నివాసుడు. వెంకటాపూర్ గ్రామంలో విజయ్ బాబు తండ్రి లక్ష్మణ్ ద్వారా సంక్రమించిన ఇల్లు, ఇంటి నెంబర్ 4-5 గల దానిలో నివాసం ఉంటున్నాడు. ఇట్టి ఇల్లు నా తాత గారైన దుర్గం రామయ్య తండ్రి రాజయ్య పేరున కలదు. కాగా, ఇట్టి ఇంటి అడుగును, వ్యవసాయ భూమి గా చూపిస్తూ తండ్రి లక్ష్మణ్ తమ్ముడు అయిన దుర్గం సత్తయ్య, అతని కొడుకు చంద్రశేఖర్ లు డాక్యుమెంట్ నెంబర్ 59/2023 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అంతేకాకుండా ఇట్టి ఇల్లు ఖాళీ చేయాలంటూ, లేకుంటే చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. దుర్గం సత్తయ్య, దుర్గం చంద్రశేఖర్, పొన్నాల సరోజన, మల్లారపు మహేష్, మారుపాక రమేష్ లు ఒక ముఠాగా ఏర్పడి మరి కొంతమందితో కలిసి తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారు. వీరి ద్వారా నాకు నా కుటుంబానికి ప్రాణభయం ఉన్నదని దయతలచి ఇట్టి తప్పుడు రిజిస్ట్రేషన్ ను రద్దుపరుచుతూ, పైన పేర్కొన్న వ్యక్తులు, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని నాకు, నా కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించగలరని ఇంటికి సంబంధించిన ప్రతులు ఫిర్యాదును కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అందజేయడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే విచారణ చేయాలని డిపిఓను ఆదేశించారు. ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ పాత ఇంటిని దౌర్జన్యంగా కూల్చివేస్తే పోలీసులకు ఫిర్యాదు చేసిన సివిల్ మ్యాటర్ అంటూ పక్కన పెట్టడం జరిగిందని, దౌర్జన్యంగా అక్రమంగా ప్రవేశించి పాత ఇంటిని చేసి జెసిబి యంత్రం సహాయంతో కూల్చితే వెళ్లి ఏంటి అని అడిగినందుకు చంపుతామని బెదిరిస్తే సివిల్ మ్యాటర్ అంటూ ఫిర్యాదును తిరస్కరించడం పట్ల ఎస్పీని సంప్రదించి పూర్తి ఆధారాలు సమర్పించనున్నట్లు తెలిపారు.

# ఈటలకు పదవి రానందుకు అనుచరులు అలక

**- ఈటెల అనుచరుల పరిస్థితి ఏంటి.?**

**- అన్ని వర్గాల ప్రజల నుండి ఈటలకు మద్దతు**

**- బిజెపిని దెబ్బతీసేందుకే ఈటల అనుచరులు రెడీ**

**- కవితతో బీజేపీ నేతల చర్చలు**

**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్)** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గా రామచందర్ రావు ఎంపిక తెలంగాణ బీజేపీలో చిచ్చురేపుతోంది. రామచందర్ రావు నియామకం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇప్పటికే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కమలం పార్టీకి గుడ్ బై చెప్పగా మిగతా అసంతృప్తి నేతలు సైతం అదే దారిలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ కు రాష్ట్ర అధ్యక్ష పదవి రాకపోవడంపై నిరసనగా చాలామంది బీజేపీ కీలక నేతలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితతో భేటీ కావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మేడ్చల్ బీజేపీలో కీలక నేత రామిడి వెంకట్ రెడ్డి తాజాగా కవితతో భేటీ కావడంతో తెలంగాణ జాగృతిలో బిజెపి నేతలు చేరతారని చర్చ జరుగుతోంది. ఇటు టిఆర్ఎస్ అటు బిజెపి వద్దనుకుంటున్న నేతలు కవితతో చేతులు కలిపి తెలంగాణలో కవితని ముఖ్యమంత్రి చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

### బీజేపీకి రామిడి వెంకట రెడ్డి గుడ్ బై..

అల్వాల్ కు చెందిన బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి తాజాగా కవితతో భేటీ కావడం రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నది. ఈటల రాజేందర్ కు రాష్ట్ర అధ్యక్ష పదవి వస్తుందని ఆశించిన వారిలో రామిడి వెంకట్ రెడ్డి ఒకరు. ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని అనేక సందర్భాల్లో రామిడి వెంకట్ రెడ్డి చెపుతూ వస్తున్నారు. కానీ అధిష్టానం మాత్రం భిన్నమైన నిర్ణయం తీసుకుంది. ఈటలను కాదని మరొకరికి ఇచ్చారని అసంతృప్తితో ఉన్న రామిడి వెంకట్ రెడ్డి తాజాగా బీజేపీకి రాజీనామా చేసి జాగృతిలో చేరేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు గత రెండు రోజులుగా జాగృతి నాయకురాలు కవితతో ఆయన చర్చలు జరుపుతున్నారని టాక్ వినిపిస్తోంది. రామిడి వెంకట్ రెడ్డి వెంట మరికొంత మంది నేతలు సైతం కమలం పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

### స్టేట్ పాలిటిక్స్ లో కొత్త సమీకరణాలు..

గత కొంత కాలంగా తెలంగాణ రాజకీయాలు బీసీ నినాదం చుట్టూ తిరుగుతున్నాయి. ఈ క్రమంలో బీసీ వర్గానికి చెందిన నేతనే తెలంగాణ బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడు కాబోతున్నారనే టాక్ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగా బీసీ నేతలైన ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ పేర్లు స్టేట్ చీఫ్ రేస్ లో ప్రధానంగా వినిపించాయి. ఓ వైపు రాష్ట్ర రాజకీయమంతా బీసీ నినాదం చుట్టూ తిరుగుతుంటే పార్టీ అధిష్టానం మాత్రం అగ్రవర్గానికి చెందిన రామచందర్ రావు పేరును ఖరారు చేసింది. ఈ క్రమంలో వెంకట్ రెడ్డి అనూహ్యంగా కవితతో భేటీ కావడం ఆయన వెంట మరికొంత మంది నేతలు వెళ్తారనే ప్రచారం జరుగుతుండటంతో కవిత టీమ్ లో ఎవరెవరు చేరబోతున్నారనేది ఉత్కంఠగా మారింది. మరోవైపు జాగృతి బలోపేతంపై కవిత దృష్టి సారించారు. జిల్లాల్లో పర్యటిస్తూ కొత్త వారిని చేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో మరికొంత మంది బడా నేతలు జతకలిస్తే రాష్ట్ర రాజకీయ చరిత్రలో కొత్త సమీకరణానికి తెర లేచినట్లేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే బీసీ నినాదం ఎజెండాతో కవిత ముందుకు వెళ్తున్న కవితతో ఎవరెవరు టచ్ లో ఉన్నారు.? అనేది ఆసక్తిగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించిన బిజెపి



అధిష్టానం రాష్ట్ర అధ్యక్షునిగా బీసీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో బీసీ నాయకులు అందరూ బిజెపి పార్టీ పై నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈటల రాజేందర్ కు బిజెపి పగ్గాలు అప్పగిస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నుండి బీసీ నాయకులు బిజెపి పార్టీలో చేరడానికి ఈటల రాజేందర్ తో బీసీ కులాల రాజకీయ నాయకులు చర్చలు జరిపారని ఈటల రాజేందర్ కు రాష్ట్ర అధ్యక్ష పదవి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతాయని బీసీ నాయకుడైన ఈటెల రాజేందర్ కు బిజెపి పగ్గాలు అప్పజెప్పితే బిజెపి పార్టీ బలోపేతం అయ్యేదని అగ్రవర్ణాలకు బిజెపి పార్టీ పగ్గాలు అప్పజెప్పడంతో బిజెపి పార్టీలో బీసీ నాయకులు నిరుత్సాహంగా ఉన్నారని, ఈటెల రాజేందర్ అనుచరులు రాష్ట్ర మొత్తంగా బిజెపి పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారని, ఈటెల రాజేందర్ అభిమానులను ఈటెల రాజేందర్ ఎలా బుజ్జగిస్తారో చూడాలి.

## హనుమంతరావు ఆశీస్సులు తీసుకున్న

# తొలుపునూరి కృష్ణ గౌడ్



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** గౌడ కులస్తుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు అన్నారు. అంబర్ పేట గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా తోలుపునూరి కృష్ణ గౌడ్ వి.హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం విహెచ్ మాట్లాడుతూ అంబర్ పేట్ గౌడ సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు.గౌడ కుల స్తులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు అప్సర్ యూసుఫ్ జాహి, ఆర్ లక్ష్మణ్ యాదవ్, నారాయణస్వామి, గడ్డం లక్ష్మణ్ గౌడ్, శ్రీమంత్ గిరి, తోలుపునూరి నరేష్ గౌడ్, విశేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ ను పంపిణీ చేసిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం




**నాచారం(ప్రశ్న న్యూస్)** దివ్యాగునికి శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను అందించింది. నాచారం కు చెందిన దివ్యంగుడైన బోట్ల పెంటయ్య కు వీల్ చైర్ అవసరాన్ని గుర్తించిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పసుమర్తి రవి సహకారం తో పెంటయ్య కు వీల్ చైర్ ను అందించారు. తన అవసరాన్ని గుర్తించి సహాయం చేసిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా పెంటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్, భాస్కర్,మహేష్,సకినాల రమేష్, గంప చంద్ర శేఖర్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**నాచారం(ప్రశ్న న్యూస్)** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. హబ్సిగూడ లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నాగులపల్లి కేశవ్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి అనంతరం ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం సిహెచ్ లక్ష్మీనారాయణ మాదిగ, వంగూరి నర్సింగరావు కంచె మనోహర్, సుద్దాల నాని, మధు, రాజు, సైదులు, బబ్బి కనకరాజు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం

# అధ్యక్షులుగా అన్నెపు ప్రభు



రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా అన్యపు ప్రభు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో సోమవారం దేవరాజ్ భవన్ లో జరిగిన ఏఐటీయూసీ (బి ఓ సి ) ఆ విషయంలో శంషాబాద్ ప్రాంతానికి చెందిన అన్యపు ప్రభు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఓసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పళ్ళ దేవేందర్ రెడ్డి, 8 రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్, ఏఐటిసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా**

**సిఐటియు నూతన అధ్యక్షులు అన్నెపు ప్రభు**

భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు అన్యపు ప్రభు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. నాకు అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన సిఐటియు నాయకులు, బి ఓ సి నాయకుల కు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రభు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**- రూ 2 కోట్ల నిధులతో పాలమాకులలో అభివృద్ధి కార్యక్రమాలు**

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో సోమవారం రూ 2 కోట్ల నిధులతో చేపట్టిన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవన నిర్మాణ కేంద్రం, గ్రామంలోని వివిధ బస్తీల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు అధికారులు, నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ శ్రవణ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుడాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌని శ్రీకాంత్ గౌడ్, అమిదుల నగర్ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, దేవ నాయక్, హుమ్లా నాయక్, మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్, శివరాం నాయక్, పాలమాకుల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా చేసిన కస్మారెడ్డిపై చర్యలేవి.?

- కేవలం నోటీసులకే పరిమితమా.? - చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- హాస్టల్ల పేరుతో అడ్డగోలు అక్రమ నిర్మాణాలు చేపట్టిన కస్మారెడ్డి - సుమారు 200 గజాల ప్రభుత్వ సిసి రోడ్డు కబ్జా
- కబ్జా చేసిన సదరు సీసీ రోడ్డు స్థలంలో తన సొంత అల్లునికి క్యాంటీన్ పెట్టించిన వైనం
- అక్రమ నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం : సంజన, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్







**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంజన ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారా.? లేదా అనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు చేపట్టే నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇందుకు గుండ్లపోచంపల్లి పురపాలక పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడమే ఇందుకు ప్రధాన నిదర్శనమని ప్రజలు ఆరోపిస్తున్నారు. గుండ్లపోచంపల్లి పురపాల సంఘం పరిధిలో కళ్ళ ముందే అక్రమ కట్టడాలు వెలుస్తున్నా పట్టించుకునే టౌన్ ప్లానింగ్ అధికారిని కరువయ్యారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కార్యాలయం పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారినిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సదరు పురపాల సంఘం పరిధిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలకు జరిమానాలు విధించి రాష్ట్ర ప్రభుత్వాని చలాన్ల రూపంలో ఆదాయం చెల్లించేలా చర్యలు తీసుకుంది.

### కబ్జా చేసిన కస్మారెడ్డి పై చర్యలేవి.?

గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో గల కండ్లకోయ హాస్టల్లకు పేరుగాంచింది. ఈ హాస్టళ్లకు కస్మారెడ్డి అనే వ్యక్తి దగ్గరుండి అక్రమ నిర్మాణాలు చేపడుతూ వచ్చిన అధికారులను మంచిగా చేసుకుని తన వంతు సహకారాలు నగదు రూపంలో కానీ, వస్తు రూపంలో కానీ అందజేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారుల మననలు పొందుతున్నారు. ఇదే అదునుగా చూసుకున్న కస్మారెడ్డి తన బిడ్డ, అల్లుడు కళ్ళలోని ఆనందం, సంతోషం కోసం గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం అధికారులు వేసిన సీసీ రోడ్డు మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీని కలుపుకుంటూ సుమారు 150 నుంచి 200 గజాల స్థలాన్ని కబ్జా చేసి క్యాంటీన్ ఏర్పాటు చేశారు. పేదోడు తన కుటుంబ జీవనం కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న గుడిసెను కూల్చివేసే అధికారులు కాస్మారెడ్డి కబ్జా చేసి క్యాంటీన్ నిర్మాణం చేపట్టిన విషయంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని కండ్లకోయ నివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం : సంజన, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్**

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టే నిర్మాణాలను వెంటనే గుర్తించి సదరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు అందజేసి వాటిని ఉన్నతాధికారుల ఆదేశాలతో కూల్చివేస్తాం

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ శేర్లింగంపల్లి సర్కిల్



**శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఈఎల్ కాలనీ, ప్రభు పద కాలనీ, శ్రీరామ్ నగర్, జె వి కాలనీ లో ఈ మధ్య కాలంలో జీ ప్లస్౦6 అంతస్తు నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మానాలపై ఎన్ని ఫిర్యాదు ఇచ్చినా డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని వదిలేస్తున్నారే తప్పా శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### మొద్దునిద్రలో శేర్లింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం..

ఇంత తతంగం జరుగుతున్నా శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు మొద్దు నిద్రలో ఉండి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏముందని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ మౌనం వెనుక అసలు విషయం ఏం దాగుందని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విజిలెన్స్ అధికారులు కూడా శేర్లింగంపల్లి సర్కిల్ లో ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి దీనిపై పలువురు స్థానికులు మండిపడుతున్నారు.

### చర్యలు తీసుకోవాలి..

శేరిలింగంపల్లి సర్కిళ్ల పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తుల నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలను అధికారులు నిలిపివేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు భారీగా మామూళ్లు తీసుకొని అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. ఈ విషయమై వెంటనే జోనల్ కమిషనర్ స్పందించి అక్రమణ నిర్మాణ దారులపై ఉక్కుపాదం మోపేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి.?

## - కేటాయించిన శాఖలపై మంత్రి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా దెబ్బతిన్న శాఖలను తనకు అప్పగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన ఐదు శాఖలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని చూస్తుంటే ఇది తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదని అన్నారు. "పశుసంవర్ధక శాఖ మొత్తం గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇచ్చి నన్నేం చేసుకోమంటారు? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అని మంత్రి శ్రీహరి నిరాశ వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అంతకుముందు కరీంనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్‌తో పాటు, కబడ్డీ, హ్యాండ్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో కొత్త క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

# శివయ్యా.. నీకు తెలివి ఉందా..?

**నా తలరాత ఎందుకిలా రాశావ్..**
**లేఖ రాసి యువకుడి ఆత్మహత్య**
**యువతలో పెరుగుతున్న మానసిక సమస్యలు**





**వేములవాడ(ప్రశ్నన్యూస్:** "శివయ్య నీకు తెలివి ఉందా..? నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా? నీ కొడుకు అయితే ఇలానే రాస్తావా? మేము నీ కొడుకులం కాదా? అంటూ దేవుడిని నిలదీస్తూ రోహిత్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన దీటి రోహిత్ ఎమ్మెస్సీ పూర్తి చేసి ప్రస్తుతం బీఎడ్ చదువుతున్నాడు. అయితే తనకు చిన్నప్పటి నుంచీ డాక్టర్ అవ్వాలనేది కోరిక. అయితే డాక్టర్ అవ్వాలనే తన కల నెరవేరక ఎప్పుడూ అసంతృప్తిగానే ఉండేవాడు. చివరకు జీవితంపై విరక్తి చెంది, దేవుడికి లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడిన రోహిత్ఒక మంచి ఆత్మహత్య లేఖ రాయాలన్న తన కోరిక నెరవేరిందని, చావడం కంటే బ్రతకడంలోనే బాధ ఎక్కువ అంటూ లేఖలో రాశాడు. "శివా, నీ అంతటి జ్ఞానంతో, నా విధిని ఇలాగే రాశావా? నీ సొంత కొడుకు కోసం కూడా నువ్వు అలాగే రాసి ఉండేవాడివా? మేము నీ పిల్లలం కాదా?" "జీవించడం వల్ల కలిగే బాధ మరణం కంటే గొప్పది మరియు నేను చాలాసార్లు ప్రయత్నించి అలసిపోయాను. బహుశా అది నా విధి కావచ్చు" అని ఆయన రాశారు. దీంతోపాటే.. మంచి హృదయాలు, స్వచ్ఛమైన ఆత్మలు కలిగిన చాలా మందిని కలిసినందుకు తాను సంతోషంగా ఉన్నానని, కానీ "మిగిలిన వ్యక్తుల గురించి మరచిపోవడమే ఉత్తమం" అని కూడా ఆయన రాశారు. చనిపోయాక తన శరీరాన్ని కాశీలో ఖననం చేయాలని.. ఇంక మరో జన్మ ఎత్తాలని కూడా తనకు లేదని రోహిత్ లేఖలో చెప్పుకొచ్చాడు. అయితే. ఇటీవలి కాలంలో వరుసగా యువత బలవన్మరణాలకు పాల్పడటం.. ఆందోళనకరంగా మారింది. చిన్న చిన్న సమస్యలకు తట్టుకోలేక.. వెను వెంటనే ఇలా ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోవడం చాలా విచారకరం. యువతలో పెరుగుతున్న మానసిక ఆనారోగ్యానికి ఇది చిహ్నమని.. దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని సైకాలజిస్టులు గుర్తుచేస్తున్నారు.లల

# బూతులు మాట్లాడితే 100 సీట్లు వస్తాయా

## సీఎం రేవంత్ కి కేటీఆర్ కౌంటర్

**మెదక్ (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతకాదు... నాలుగు బూతులు మాట్లాడితే 100 సీట్లు వస్తాయా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 100 కాదు జనం తన్ని తరిమివేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఫైర్ అయ్యారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత మైనంపల్లికి చెందిన నేతలు భారీగా బీఆర్ఎస్ లో చేరారు. రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో ప్రశ్నిస్తున్న వారిని అరెస్టు చేయకుండా, తెలంగాణ ప్రజల్ని అవమానించకుండా ఉంటే మంచిది. మరో మూడున్నరేళ్లు అధికారం ఉన్నా, ప్రతిపక్షంలోకి అధికార పార్టీ కార్యకర్తలు, నేతలు వచ్చి చేరడం అంటే కాంగ్రెస్ మీద ఎంత విరక్తి వచ్చిందో తెలుస్తోందని కేటీఆర్ అన్నారు. సిద్దిపేటలో పందులను మా శ్రేణులు తరిమేశారని, మెదక్ లో కొన్ని గాడిదలు మిగిలాయని వాటి సంగతి కూడా మీరే చూడాలని అన్నారు. రేవంత్ రెడ్డికి వాత పెట్టేది బీఆర్ఎస్ కార్యకర్తలే. ఆయన గురించి చెప్పాలంటే,... ఊళ్ళల్లో జనం ముందు మైకులు పెడితే తెలుస్తుంది. సీఎం స్థాయిలో ఉండి చిల్లర మాటలు మాట్లాడే వ్యక్తిని ఈయన్నే చూస్తున్నామని కేటీఆర్ మండిపడ్డారు.

# ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటు

**- పత్రికలో అసత్య వార్తలు రాస్తే చర్యలు తీసుకోండి : పిఆర్ జిఐ**
**- ఆర్ఎన్ఐ లేని పత్రికలు ప్రెస్ ఐడీ కార్డ్ జారీ చేస్తే కఠిన చర్యలు**




న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వాల పై, కేంద్రం పై అసత్య వార్తలు ప్రచురిస్తూ, దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని ఆర్ఎస్ఐ(కేంద్ర ప్రభుత్వ అనుమతులు) లేని పత్రిక లు ఊహాజనిక వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోఅసంఖ్యాధికంగా ఆర్ఎన్ఐ అనుమతులు లేని పి డి ఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్, పిఆర్ జిఐ న్యూఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి ఆర్ఎస్ఐ లేని పత్రికలపై వేటుకు రంగం సిద్ధం చేసింది.కఠిన ఆదేశాలు జారీ చేస్తూ ఇక ముందు ఆర్ఎస్ఐ లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని వాళ్లు ప్రెస్ ఐడి కార్డులు జారీ చేసే అధికారం లేదని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని, అలాగే ఆర్ఎన్ఐ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలు డిపిఆర్ ఓ ల దగ్గర ఉండాలని తెలిపింది. పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది. దీని గమనించి రాష్ట్రలలో జిల్లా పౌరసంబంధాల అధికారులు(డిపిఆర్ఓ) పరిగణించాలని ఆర్ఎన్ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588